క్లుప్తంగా

గంగమ్మ తల్లీ..కరుణించు


గంగమ్మ శిరస్సు ఊరేగింపు

వి.కోట: మండలంలోని దాసార్లపల్లె, భారత్‌నగర్‌లో మంగళవారం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి నుంచే మహిళలు పొంగళ్లు, దీపారాధనలు ప్రారంభించారు. సోమవారం రాత్రి అమ్మవారి శిరస్సును పట్టణ, గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. పూలగెరిగె, డప్పులు, బాణసంచా వేడుకలతో ఊరేగింపు వైభవంగా కొనసాగింది. మంగళవారం ఉద యం భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం జరిగింది. అనంతరం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు విచ్చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


సదుం: చెక్కును పంపిణీ చేస్తున్న నాయకులు

సదుం: మండల పరిధిలో ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్‌కుమార్‌కు రూ.80 వేలు, బూరగమందకు చెందిన వెంకటరమణకు రూ.20 వేలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్టు వారు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మసీదు అభివృద్ధికి రూ.6 లక్షలు


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెబుతున్న మసీదు పెద్దలు

పలమనేరు: పట్టణంలోని జామియా మసీదు అభివృద్ధికి ఎమ్మెల్యే వెంకటేగౌడ రూ.6లక్షలను మంజూరు చేశారు. ఈమేరకు మసీదు పెద్దలు హిమామ్‌సాబ్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే వెంకటేగౌడను మంగళవారం ఆయన నివాసంలో కలసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, కమిషనర్ కిరణ్‌కుమార్‌కు సైతం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు తప్పనిసరి


మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

పెద్దపంజాణి: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరని ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప చెప్పారు. మంగళవారం మండలంలోని చలమంగళం పంచాయతీ చిన్నేపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు ఆధార్ నమోదుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సూపర్‌వైజర్లు రాధ, సుజాత పాల్గొన్నారు.

విద్యార్థినులకు మెడల్స్ బహూకరణ


విద్యార్థులను సన్మానిస్తున్న త్రిమూర్తిరెడ్డి, రుద్రాణి

పుంగనూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించారు. మంగళవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, దుస్తులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఏటా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సత్కరిస్తామని త్రిమూర్తిరెడ్డి తెలిపారు. చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని, పట్టుదలతో చదవాలని సూచించారు. హెచ్‌ఎం రుద్రాణి, క్లబ్ ప్రతినిధులు సురేష్, రజి, ఈశ్వరమ్మ, మహేంద్రరావు, విశ్వనాథ్, రవీంద్రారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గోపి పాల్గొన్నారు.

22న మండల సమావేశం

పుంగనూరు: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

నైరుతి రాకతో దుక్కులకు సన్నద్ధం

జిల్లాలోనే పలమనేరు వ్యవసాయశాఖ డివిజన్‌లో వేరుశనగ సాగు అత్యధికం. ఇక్కడ మెట్టభూములు ఎక్కువగా ఉన్నాయి. ఇవి పూర్తిగా వర్షాధారం కాబట్టి రైతులు ఖరీఫ్‌లో వేరుశనగను ఎక్కువగా సాగు చేస్తుంటారు. నైరుతి రుతుపవనాల ప్రవేశంతో ఈ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు దుక్కులకు సన్నద్ధమవుతున్నారు. ఈ దఫా ప్రభుత్వం అదునుకు ముందుగానే సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసింది. ఈసారి పంట దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు.

–పలమనేరు


పలమనేరు : పొలం దుక్కి దున్నుతున్న రైతు

- పలమనేరు డివిజన్‌లో వేరుశనగ సాగే ప్రధానం
- 10,380 క్వింటాళ్ల సిబ్సిడీ విత్తనాల పంపిణీ
- ఈసారి దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని అధికారుల అంచనా

పలమనేరు వ్యవసాయ డివిజన్‌లో వేరుశనగ సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. నైరుతి ప్రవేశంతో రైతులు పొలాలను దుక్కుదున్నే పనుల్లో ని మగ్నమయ్యారు. సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖ ఏడీ అన్నపూర్ణాదేవి సూచించారు. సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. సూచనలు ఇలా..

- ఈనెలాఖరు నుంచి జూలై 15 వరకు విత్తుకు అదును
- ఎకరాకు 50 కిలోల విత్తనాలను మాత్రమే వేసుకోవాలి
- సరైన విత్తన మోతాదుతో మొక్కకు మొక్కకు మధ్య దూరం పెరిగితే మంచి దిగుబడి వస్తుంది
- కిలో వేరుశనగ విత్తనాలను 4గ్రాముల ట్రైకోడర్మావిరిడితో శుద్ధి చేసుకుంటే తెగుళ్లను అరికట్టవచ్చు
- సాలుకు సాలుకు మధ్య 30 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 10 సెం.మీ దూరం ఉండాలి
- విత్తనం 5 సెం.మీ లోతులోపు పడేలా చూడాలి. లేకుంటే మొలకశాతం తగ్గుతుంది
- భూసార పరీక్షల మేరకు ఎకరాకు నాలుగు టన్నుల పశువుల ఎరువు, 70 కిలోల సూపర్ పాస్ఫేట్, 33 కిలోల పొటాష్, 23 కిలోల యూరియాను వాడాలి
- విత్తేసమయంలో ఎకరాకు 200 కిలోల జిప్సం వాడితే వర్షాభావం నుంచి కాపాడుకోవచ్చు.
- విత్తిన 25 రోజుల లోపు గొర్రుతో అంతర కృషి చేయాలి. ఆపై ఊడలు దిగుతాయి కాబట్టి అంతరసేద్యం చేయకూడదు.
- అంతరపంటలుగా 7:1తో అలసంద, జొన్న, మినుము, అనప, బీన్సు తదితరాలను సాగు చేసుకోవచ్చు.
- పొలం చుట్టూ నాలుగు వరుసలు జొన్న, సజ్జల ను విత్తుకుంటే తెగుళ్ల ఉధృతి తగ్గుతుంది.

పలమనేరు వ్యవసాయశాఖ డివిజన్‌లో ...

కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని ఏడు మండలాలు

వేరుశనగ సాధరణ సాగు 14,388 వేల హెక్టార్లు

10,380 క్వింటాళ్ల కే–6 రకం విత్తనాల పంపిణీ


అన్నపూర్ణాదేవి,అగ్రికల్చర్ ఏడీ, పలమనేరు.

ఎంఈఓ–2 బాధ్యతల స్వీకారం


రొంపిచెర్ల: శ్రీనివాసులకు అభినందనలు చెబుతున్న ఉపాధ్యాయులు


సదుం: దామోదరకు శుభాకాంక్షలు చెబుతున్న ఉపాధ్యాయులు

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండల విద్యాశాఖ అధికారి–2గా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈవో హసన్‌బాషా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు శ్రీనివాసులును కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు రమణారెడ్డి, చెంగారెడ్డి, రమణయ్య, రవిశేఖర్ రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

సదుం ఎంఈఓ–2గా దామోదర

సదుం: మండల రెండవ విద్యాశాఖ అధికారిగా దామోదర మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓ శ్రీరాములు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మార్సీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

బైరెడ్డిపల్లె ఎంఈఓ–2గా షేక్ నౌషాద్

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె మండల ఎంఈఓ–2గా షేక్ నౌషాద్ బాధ్యతలు స్వీకరించారు. గంగవరం మండలం నిడిగుంట హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు ఎంఈఓ సాయిలీల తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

పులిచెర్ల–2 ఎంఈఓగా పోకల తాతయ్య

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల–2 ఎంఈఓగా పోకల తాతయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎంఆర్‌సీలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను సత్కరించారు. ఎంఈఓ సిద్ధరామయ్య పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లె : ఎంఈఓ–2 షేక్‌నౌషాద్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఎంఈఓ సాయిలీల


పులిచెర్ల: పోకల తాతయ్యకు సన్మానం

3 నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

పలమనేరు: నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె మండలం తీర్థం గ్రామంలో జూలై 3వ తేదీ నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు ఆగ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం నిర్వాహకుడు కేశవులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశూరు సోదరులచే గొప్ప నాద స్వర కచేరీ ఉంటుందని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో సంగీతాభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కేశవులు కోరారు.

రెగ్యులరైజ్ చేయాలని నిరసన

పలమనేరు:పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2014 నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఆసంఘ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదేళ్ల పూర్తి చేసుకున్న వారికి జాబ్ గ్యారెంటీ కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం నేతలు బాలకృష్ణ, చెంగయ్య, దీప తదితరులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పలమనేరు: పలమనేరు అర్బన్ పోలీసుస్టేషన్‌లో పరిధిలో మద్యం అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన రెండు మోటార్ సైకిళ్లను బుధవారం ఉదయం వేలం వేయనున్నట్లు పలమనేరు ఎస్‌ఐ సుబ్బారెడ్డి తెలిపారు. గంగవరం పోలీసుస్టేషన్ ఆవరణలో జరిగే ఈవేలంలో ఆసక్తిగలవారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

జగనన్న సురక్షతో సేవల పటిష్టం


పలమనేరు : సిబ్బందితో సమీక్షిస్తున్న మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిదీన్

పలమనేరు: పౌరసేవలను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిదీన్ తెలిపారు. పట్టణంలోని సచివాలయాల్లో జూలై 1 నుంచి 31 దాకా వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలు కోరిన సర్టిఫికెట్ల మంజూరు కార్యక్రమం ప్రత్యేకంగా సాగుతుందని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ రవిరెడ్డి, ఎన్విరాల్‌మెంట్ ఏఈ రూపేష్, పట్టణంలోని సచివాలయాల సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

పెద్దపంజాణి: జగనన్న సురక్ష పథకాన్ని అర్హులందరూ ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమంలో సర్టిఫికేట్‌లను అందజేస్తామని తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మశ్రీ, సచివాలయాల కన్వీనర్ పృధ్వీ, విస్తరణ అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలోనే అధికారులు

వి.కోట: మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు జగనన్న సురక్ష పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారులు బృందంగా ఏర్పడి ఒక రోజు అక్కడే ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని, పథకాల లబ్ధి చేకూరుస్తారని, సర్టిఫికెట్‌లు జారీ చేస్తారని పేర్కొన్నారు. వలంటీర్లు ఈ పథకం ఆవశ్యకతను ముందుగా ప్రజలకు తెలిజేయాలని సూచించారు. వైస్‌ఎం పీపీ డాక్టర్ తమీమ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, ఎంపీడీఓ మహేష్, తహసీల్దార్ చిట్టిబాబు, ఏపీఓ అశోక్‌రెడ్డి, ఆర్‌ఐ మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

సోమల: అర్హులైన వారెవరూ మిగిలిపోకుండా అందరికీ పథకాలు అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యం అని ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లతో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జూలై 1 నుంచి ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సర్టిఫికెట్లను ఇళ్ల వద్ద ఇవ్వనున్నట్లు తెలిపారు. వలంటీర్లు ముందుగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, అవసరమైన సర్టిఫికెట్లకు సంబంధించి అర్జీలు తీసుకోవాలన్నారు. డీటీ ప్రకాష్ బాబు, ఇన్చార్జి ఈఓపీఆర్డీ సుధాకర్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు పాల్గొన్నారు.


వి.కోట: మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు


సోమల: మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరయ్య

మహిళా సాధికారతే ధ్యేయం


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: మహిళా సాధికారతే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ భరత్ అన్నారు.మంగళవారం మండలంలోని సింగసముద్రం పంచాయతీ పరిధిలోని జీడిమాకులపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పథకాల అమలుపై ఆయన ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నవరత్నాల కార్యక్రమంలో మహిళలకు నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సముచిత స్థానం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత లాంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కాలువలు, గృహ నిర్మాణాలకు అనుమతులు కావాలని స్థానికులు కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధికి మరింత నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్నతాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అశ్విని, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, నేతలు జయప్ప, సుబ్బారెడ్డి, జాబీర్, సతీష్, కేశవరెడ్డి, మంజునాథ్ రెడ్డి, బోర్‌వెల్ చెంగారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎస్‌ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

రైతుల ముంగిటకే భూముల రిజిస్ట్రేషన్


రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

గుడుపల్లె : భూముల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ సౌకర్యం సచివాలయాల్లో రైతులకు అందుబాటులో ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెగ్గిలిపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్లను ఆయన పరిశీలించారు. నల్లగాంపల్లె గ్రామానికి చెందిన రైతు రాజుకు సంబంధించిన స్థలం సచివాలయలంలో రిజిస్ట్రేషన్ చేశారు. జేసీ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించి అన్ని సేవలు గ్రామ సచివాలయాల్లోనే లభిస్తున్నాయని తెలిపారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఆర్‌డీవో శివయ్య, తహసీల్దార్ గుర్రప్ప, ఎంపీడీఓ రమణ, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నాగభూషణం, కార్యదర్శి చంద్రప్ప పాల్గొన్నారు.

రాగి పంట సాగుతో అధిక లాభాలు


సూచనలిస్తున్న ఏఓ హరిప్రసాద్

సదుం: రాగి పంటసాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని, రైతులు ఈ పంట సాగుపై మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ ఏడీఏ శివకుమార్ సూచించారు. మండలంలోని ఎర్రాతివారిపల్లె ఆర్‌బీకేలో చిరుధాన్యాల సాగుపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం నేపథ్యంలో మన జిల్లాలో రాగి సాగుకు ప్రోత్సాహం అందించి, సాగి విస్తీర్ణం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఏడు సంవత్సరాల కంటే తక్కువ ఉన్న మామిడి తోటల్లో అంతర పంటగా రాగిని సాగు చేయవచ్చని అన్నారు. ప్రభుత్వం క్వింటాల్ రూ. 3800 గ్యారెంటీ ధరతో కొనుగోలు చేస్తుందని చెప్పారు. సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలత, ధనశేఖర్‌రెడ్డి, ఏఓ హరిప్రసాద్, వీపీఎస్ మనీషా పాల్గొన్నారు.

గాలీవాన– కూలిన చెట్టు


నేలకూలిన చెట్టు


తొలగింపు చర్యల్లో మున్సిపల్ చైర్మన్

కుప్పం: పట్టణంలో మంగళవారం తెల్లవారు జామున గాలి, వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద గాలికి చెట్టు నేలకూలింది. ఈ చెట్టు కింద నిర్వహిస్తున్న చిల్లర దుకాణంలోని సామగ్రి దెబ్బతినింది. సమాచారం అందిన వెంటనే మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, సిబ్బంది, అగ్నిమాపక, రెస్కో అధికారులు సంఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. రోడ్డు అడ్డంగా పడి ఉన్న చెట్టు తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ఎర్రపాపిరెడ్డి గారిపల్లె పంచాయతీ వడ్లపల్లెకు చెందిన ఇ.క్రిష్ణయ్య(78) మంగళవారం మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కల్లూరు ఎస్‌హెచ్‌ఓ విశ్వనాథ్ కథనం మేరకు.. వడ్లపల్లెకు చెందిన ఇ.కృష్ణయ్యకు ఒంటరిగా ఉన్నాడు. పిల్లలకు వివాహాలై వెళ్లిపోయారు. భార్య చనిపోయింది. ఒంటరి తనంతో మనస్తాపం చెందాడు. మంగళవారం విషం తాగి స్పృహకోల్పోయాడు. గుర్తించిన చుట్టు పక్కల వారు తిరుపతి రుయాకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు

విద్యాహక్కు చట్టంపై అవగాహన

చిత్తూరు కలెక్టరేట్ : స్థానిక పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో 8, 9 తరగతుల విద్యార్థులకు విద్యాహక్కు చట్టంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే హక్కులను, చట్టాలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తెరిగి, సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అన్నింటా రాణించాలని మార్గదర్శనం చేశారు. డీఈవో విజయేంద్రరావు మాట్లాడుతూ డ్రాపౌట్స్‌ను తిరిగి స్కూళ్లలో చేర్పించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఓంకార్‌రావు మాట్లాడుతూ, 18 ఏళ్లలోపు వారిని పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కల్లూరులో వైద్య సిబ్బంది ర్యాలీ

పులిచెర్ల(కల్లూరు): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కల్లూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసరు జానకీరావు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కల్లూరులో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి కుముదవల్లి, సిబ్బంది పాల్గొన్నారు.